## క్లుప్తంగా

### దరఖాస్తు గడువు పొడిగించాలి

మునగాల : రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు గడువును పొడిగించాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. వరుస సెలవులు రావడం , వెబ్‌సైట్ తరచూ సర్వర్ డౌన్ అవుతుండడంతో దరఖాస్తు చేసుకోవడానికి నిరుద్యోగ యువత ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం పునరాలోచించి దరఖాస్తు గడువు తేదీని మరో వారం రోజుల పాటు పొడిగించాలని కోరారు.

### మహనీయులకు నివాళి



పూలే, అంబేద్కర్ చిత్రపటాల వద్ద నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నేరేడుచర్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే, అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఉపాధ్యాయులు వీర బాబు, జానకిరాములు, అన్నపూర్ణ, నర్సింహారావు, మాధవి, భానుమతి, నాగమణి, ఆఫ్రిన్, బికోజీ, బాలు, వెంకట్‌రెడ్డి, రామ్మూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, లాలు, నగేష్, విజయలక్ష్మి, సరస్వతి, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

### ఉద్యోగాలకు 38 మంది విద్యార్థులు ఎంపిక

చిలుకూరు : మండలంలోని మిట్స్ ఉమెన్స్ ఫార్మసీ కళాశాలలో విద్యార్థులకు శనివారం ప్రముఖ ఫార్మా స్యూటికల్ సంస్థ మెడ్ ప్లస్ ఆధ్వర్యంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేశారు. కళాశాల నుంచి 38 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి వారికి ఉద్యోగ ఆఫర్ లేటర్లు అందజేసినట్లు మెడ్ ప్లస్ హెచ్‌ఆర్ఎం ముద్దసర్ తాజుద్దీన్ తెలిపారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డి, వైస్ చైర్మన్ మధిర గౌతమ్‌రెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భద్రంరాజు రాము, మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ చిర్రా కేశవరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, ఏఓ శ్రీనివాస్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శివలీల, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

### ధ్యానంతో మానసిక ప్రశాంతత

హుజూర్‌నగర్ : ధ్యానంతో మానసిక నిశ్చలత, ప్రశాంతత లభిస్తుందని హార్ట్ ఫుల్ నెస్ సెంటర్ జోనల్ కోఆర్డినేటర్ సీహెచ్.వరప్రసాద్, డాక్టర్ రామారావు అన్నారు. శనివారం పట్టణంలోని వాసవి భవన్‌లో రెండవ రోజు ధ్యానం, యోగపై ఉచిత శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ సంస్థ సభ్యులు శ్రీలక్ష్మి, వి.మీనాక్షి, స్వర్ణలత, రామాంజిరెడ్డి, నారాయణరెడ్డి, మహేంద్ర, రామకృష్ణ, యోగి, ఓరుగంటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

హుజూర్‌నగర్ : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి కోరారు. శనివారం పట్టణంలో నిర్వహించిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. వరి కోతలు పూర్తి కావస్తున్నా ధాన్యం నేటికీ కొనుగోళ్లు వేగవంతం కాలేదని అన్నారు. సంఘం నాయకులు ఆర్.మురళి, దుగ్గి బ్రహ్మం వీరమల్లు, వెంకటనారాయణ, వీరస్వామి, వేణు, వెంకటి, వెంకటేశ్ పాల్గొన్నారు.

### కార్మికులు బాధ్యతలను గుర్తుంచుకోవాలి

హుజూర్‌నగర్ : కార్మికులు హక్కులతో పాటు బాధ్యతలనూ గుర్తుంచుకోవాలని ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో నిర్వహించిన పార్ బాయిల్డ్ రైస్ మిల్లు కార్మికుల గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. మిల్లుల యాజమాన్యంతో కొత్త అగ్రిమెంట్ కుదిరినందున పాత అగ్రిమెంట్ స్థానంలో చేర్చాల్సిన అంశాలపై చర్చించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు సలిగంటి జానయ్య, మేకపోతుల వీరబాబు, కె.సుబ్బారావు, సోమగాని బాలకృష్ణ, అమరబోయిన ప్రసాద్, మోదాల సీతారాములు, గుండెబోయిన శ్రీను, గద్దం నాగరాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు అభినందన

హుజూర్‌నగర్ : నాసా ఇటీవల నిర్వహించిన ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ -2025లో పట్టణానికి చెందిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో రెండవ బహుమతి సాధించినట్లు హెచ్ఎం వెంకటరమణ శనివారం తెలిపారు. బహుమతి పొందిన విద్యార్థులను ఆయన అభినందించి మాట్లాడారు.

### నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మునగాల : మండలంలోని రేపాల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో నరసింహులగూడెం ఫీడర్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు రేపాల సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న నరసింహులగూడెం గ్రామంతో పాటు వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల ట్రాన్స్‌కో ఏఈ వికాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇరుకు గదులు.. అరకొర వసతులు

- అద్దె గదులు, పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ
- ఇబ్బందులు పడుతున్న పిల్లలు, గర్భిణులు, బాలింతలు
- సొంత భవనాలు నిర్మించాలని వేడుకోలు



చౌటపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం

మఠంపల్లి : మండలంలో అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగిస్తున్నారు. ఇరుకు గదుల్లో అంగన్‌వాడీ సిబ్బంది, కేంద్రాలకు వచ్చే పిల్లలు, గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు. సరైన సౌకర్యాలు లేవని అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

**రెండు క్లస్టర్ల పరిధిలో 51 కేంద్రాలు..**

మండలంలో 29 గ్రామ పంచాయతీల పరిధిలో గల అంగన్‌వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ విభాగంలో రెండు క్లస్టర్లుగా విభజించారు. మఠంపల్లి క్లస్టర్- 1 పరిధిలో 26 కేంద్రాలు, బక్కమంతులగూడెం క్లస్టర్-2 పరిధిలో 25 కేంద్రాలను ఏర్పాటు చేశారు. క్లస్టర్‌కు ఒక ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పర్యవేక్షణలో 51 మంది అంగన్‌వాడీ టీచర్లు, 51 మంది ఆయాలు పనిచేస్తున్నారు. మొత్తం 51 అంగన్‌వాడీ కేంద్రాల్లో సుమారు 2837 మంది 6 సంవత్సరాలలోపు పిల్లలున్నారు. వీరికి చదువు, ఆటాపాటలు నేర్పుతున్నా రు. అంతే గాక ఈ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారానే ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పాలు, గుడ్లు, భోజనం, తదితర పౌష్టికాహారం అందజేస్తోంది.

**నిర్మాణానికి స్థలంలేక..**

కాగా, అనేక ఏళ్ల క్రితం అంగన్‌వాడీ కేంద్రాలకు మఠంపల్లి పరిధిలో 11 భవనాలు, బక్కమంతులగూడెం పరిధిలో మరో 13 భవనాలు మాత్రమే నిర్మించారు. అదేవిధంగా పెదవీడు, చెన్నాయిపాలెం, భీమ్లాతండా, రామచంద్రాపురంతండా, మఠంపల్లి, జామ్లాతండా తదిరత గ్రామాల పరిధిలో సుమారు 6 అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు మంజూరైనప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మూడు భవనాల నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయి. మూడు భవనాల నిర్మాణానికి స్థలం దొరకక ప్రారంభించలేదు. ఇప్పటికైనా ఆగిపోయిన భవనాల నిర్మాణాలు పూర్తిచేయించాలని, అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

**సొంత భవనాలు నిర్మించాలి**



మండలంలో అత్యధికంగా అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె గదుల్లోనే నిర్వహిస్తున్నారు. దీంతో ఇరుకు గదుల్లో పిల్లలు, గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు. కావున అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించేందుకు గాను అధికారులు చొరవ చూపి స్థలాల కోసం గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులను సంప్రదించాలి.

– మోదె లింగయ్యయాదవ్, చౌటపల్లి

**ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం**



సొంత భవనాలు లేని అంగన్‌వాడీ కేంద్రాల వివరాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నిర్మాణంలో ఉన్న మూడు అంగన్‌వాడీ కేంద్రాల భవనాలకు నిధులు విడుదల కాకపోవడంతో పనులు పూర్తికాలేదు. మరో మూడు చోట్ల స్థలం దొరకలేదు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు, గర్భిణులు, బాలింతలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నాం.

– వసంతలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, మఠంపల్లి క్లస్టర్

# గ్రామాల్లో బీజేపీని బలోపేతం చేయాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలతారెడ్డి



చిలుకూరులో బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షురాలు శ్రీలతారెడ్డి

చిలుకూరు : గ్రామాల్లో బీజేపీని బలోపేతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా శనివారం చిలుకూరు బస్టాండ్ సెంటర్‌లో నూతనంగా పార్టీ దిమ్మె ఏర్పాటు చేయగా ఆమె పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని అన్నారు. ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు కోరారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మోదుగు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు యాదా రమేష్, వంగవీటి శ్రీను, లక్ష్మణ్, కొడారు సుదర్శన్, కొడారు రాము, ఓరుగంటి కిట్టు, బాలేబోయిన వెంకటి, మీసాల మట్టయ్య, కొండా శ్రీను, ముక్కా ఎల్లయ్య, కొండా రాంబాబు, మణి, బొల్లేపల్లి విద్యాసాగర్, సతీష్, బెల్లంకొండ గోవిందు, లిక్కి మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రామిరెడ్డి

నేరేడుచర్ల : మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఉచిత కుట్టు శిక్షణ ఉపయోగపడుతుందని టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు, హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి అన్నారు. శనివారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో కృష్ణకుమారి ట్రస్ట్ భవనంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కృష్ణకుమారి ట్రస్ట్ ఉపాధ్యక్షుడు సుంకర క్రాంతికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నారపరాజు శ్రీనివాస్‌రావు, నెట్టె సత్యనారాయణ, బాలకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, రత్నకుమారి, ప్రదీప్తి, సావిత్రి, మహిళలు పాల్గొన్నారు.

# ఏడాది కాలంలో నాలుగు ఉద్యోగాలు

- నాలుగు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన రంగానాయక్



రంగానాయక్

మఠంపల్లి : మండలంలోని కామంచికుంటతండాకు చెందిన ధరావత్ భీలునాయక్, మీరీ దంపతుల రెండవ కుమారుడు ధరావత్ రంగానాయక్ ఏడాది కాలంలో నాలుగు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. గతేడాది జూలైలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ మేనేజర్‌గా, ఆగస్టులో ఇండియన్ రైల్వేలో ఉద్యోగం, సెప్టెంబర్‌లో మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్‌లో ఉద్యోగం సాధించాడు. ప్రస్తుతం స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం చేస్తూనే ఈనెల 11న వెలువడిన ఫలితాల్లో కోల్ ఇండియా లిమిటెడ్‌లో అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. కాగా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న తన సోదరుడిని ఆదర్శంగా తీసుకొని, తమ తల్లిదండ్రులు కష్టాలు పడుతుండడంతో ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించి వారి కష్టాలు తీర్చాలని పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించినట్లు రంగానాయక్ తెలిపాడు. ఈ సందర్భంగా రంగానాయక్‌ను తండా మాజీ సర్పంచ్ సునీతాలాలునాయక్, తల్లిదండ్రులు, కుటుంబసభ్యులతో పాటు తండావాసులంతా అభినందించారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



హుజూర్‌నగర్ : హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న భక్తులు



హుజూర్‌నగర్‌రూరల్ : ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురంలో గల శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, స్వామివారి మాన్యసూక్త మంత్రంతో అభిషేకం, నాగవల్లీ దళాలతో సహస్ర నామార్చన, పంచామృతాలతో అభిషేకం, అలంకరణ, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయ ఈవో చలపతి, అర్చకులు నర్సింహాచార్యులు, అన్వేష్‌కుమార్‌చార్యులు, భక్తులు పాల్గొన్నారు.

**హనుమాన్ విజయోత్సవ ర్యాలీ**

హుజూర్‌నగర్ : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం హుజూర్‌నగర్‌లో హనుమాన్ వి జయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. పట్టణ ంలోని రామాలయం వద్ద నుంచి ఆంజనేయస్వామి ఆలయం వరకు మేళతాళాలతో విజయోత్సవ ర్యాలీ కొనసాగింది. తొలుత ఆలయంలో భక్తులు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా తిరుకల్యాణ మహోత్సవం



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీశాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాయంలో శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి తిరుకల్యాణ మహోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం, అర్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామికి గజవాహన సేవ, గోదాదేవికి పల్లకీసేవ నిర్వహించారు. తదనంతరం నూతన పట్టు వస్త్రాలతో స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవాన్ని రసరమ్యంగా రక్తికట్టించారు. అనంతరం విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనము, రక్షాబంధనం, రుత్విగ్వరణం, మధుపర్కపూజ, మాంగల్యధారణను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ఈఓ లక్ష్మణారావు, ధర్మకర్తలు, అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# వనజీవి రామయ్య మృతి తీరని లోటు



వనజీవి రామయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు

కోదాడ : వనజీవి రామయ్య మృతి పర్యావరణానికి తీరని లోటని కోదాడకు చెందిన పర్యావరణ ఉద్యమకారుడు కొల్లు లక్ష్మీనారాయణ అన్నా రు. రామయ్య మృతిచెందిన విషయం తెలుసుకున్న లక్ష్మీనారాయణ శనివా రం ఆయన స్వగ్రామానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు గాను మొక్కలు నాటడమే జీవిత లక్ష్యంగా పెట్టుకొని చనిపోయే వరకు అంకితభావంతో పనిచేసిన ధన్యజీవి రామయ్య అని కొనియాడారు. కోదాడలోని శ్రీమన్నారాయణ కాలనీలో మొక్కలు నాటేందుకు వనజీవి రామయ్య వచ్చిన సమయంలో ఆయన ఇచ్చిన స్ఫూర్తితో తాను కూడా మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. వనజీవి రామయ్యకు గుర్తుగా కోదాడలో జమ్మిచెట్టు నాటి ఆ బజార్‌కు జమ్మిచెట్టు బజార్ అని పేరు పెట్టామని చెప్పారు.

**వనజీవి రామయ్యకు నివాళి**

కోదాడ : పర్యావరణ పరిరక్షణకు జీవితకాలం కృషి చేసిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి తీరని లోటని ప్రధానోపాధ్యాయుడు అప్పారావు అన్నారు. శనివారం కోదాడలోని తేజ టాలెంట్ పాఠశాలలో రామయ్య సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# అన్ని వర్గాలకు న్యాయం చేస్తేనే సమర్థిస్తాం



రాస్తారోకో చేస్తున్న సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్ : ప్రభుత్వం దేశంలోని అన్ని వర్గాలకు న్యాయం చేస్తేనే సీపీఐ సమర్థిస్తుందని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ శనివారం హుజూర్‌నగర్‌లోని ప్రధాన రహదారిపై సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మతతత్వ రాజకీయాలతో దేశ ప్రజలను విభజించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు జడ శ్రీనివాస్, జక్కుల రమేష్, యల్లావుల రమేష్, మామిడి నరసయ్య, జక్కుల శ్రీను, సత్యావతి, రవీందర్ రెడ్డి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధుల కొరత లేదు

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి



మునగాలలో పీహెచ్‌సీ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి



మోతెలో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

మునగాల : కోదాడ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధుల కొరత లేదని, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో అభివృద్ధిలో ముందంజలో ఉన్నట్లు ఎమ్మెల్యే ఎన్.పద్మావతి తెలిపారు. మునగాల మండల కేంద్రంలో 15వ ఫైనాన్స్ నిధులు రూ.1.56 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని శనివారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలంతో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి వి.ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పీహెచ్‌సీలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తానన్నారు. 24/7 వైద్య సేవలు అందేలా చూడాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్తామని, పోస్టుమార్టం సౌకర్యం కల్పించేందుకు ప్రయత్నిస్తానన్నారు. మండల కేంద్రంలో ట్రామా సెంటర్, బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు వివరించారు. అవసమైతే పీహెచ్‌సీ ఆవరణలో సిబ్బందికి కాలనీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, పంచాయతీరాజ్ ఈఈ వెంకటయ్య, డీఈ హర్ష, ఏఈ వసంత, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు, పోలీస్ సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పి.రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొక్కెళ్లపాటి సాయి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల జానకిరెడ్డి, మాజీ ఎంపీపీ ఎలక బిందు, మాజీ ఎంపీటీసీ సభ్యులు కాసర్ల కల్పన, ఉప్పుల రజిత, కాంట్రాక్టర్ షేక్ గౌస్ పాల్గొన్నారు.

**రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన..**

మండలంలోని మొద్దులచెరువు నుంచి మోతె మండల కేంద్రం వరకు నిర్మించే డబుల్ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే పద్మావతి శనివారం పరిశీలించారు. రహదారి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, సంబంధిత శాఖ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళల అభివృద్ధి**

మోతె : కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళలు అభివృద్ధి చెందుతున్నారని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. శనివారం మోతె మండల కేంద్రంలో రూ.కోటి నాలుగు లక్షల రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను 104 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యానారాయణ, తహసీల్దార్ శ్రీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ లావణ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, మండల నాయకులు మాత్యనాయక్, ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



కోదాడ : బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని అభినందిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

**ఏకగ్రీవ ఎన్నిక అభినందనీయం**

కోదాడ : కోదాడ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అభినందనీయమని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. శనివారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులను ఆమె అభినందించారు. కోదాడలో రూ.27 కోట్లతో అన్ని రకాల సౌకర్యాలతో నూతన భవనాలను నిర్మిస్తున్నందున న్యాయవాదులకు, కక్షిదారులకు ఇబ్బందులు ఉండవని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మృతి

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ వార్డు సభ్యురాలు వేపూరి చిట్టెమ్మ (78) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీలో గత 40 ఏళ్లుగా ఆమె క్రియాశీలకంగా ఉన్నారు. మృతురాలికి భర్త రాములు, ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుర్లున్నారు. ఆమె మృతదేహానికి ఎమ్మెల్యే నలమాద పద్మావతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి సంతాపం తెలిపారు.ఆమె వెంట కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, టీపీసీసీ డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

### సన్నబియ్యంతో సహపంక్తి భోజనం

మునగాల : మండలంలోని కృష్ణానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల గిరిజనతండాలో కేతావత్ బాలాసింగ్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వం నుంచి పొందిన సన్నబియ్యంతో సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బేతం రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు సురగాని భద్రాజిగౌడ్, నాయకులు సారెడ్డి కోటిరెడ్డి, గోవిందరాజు నాయక్, శేఖర్, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకన్నగౌడ్, సక్రునాయిక్, మాజీ సర్పంచ్, మాజీ వార్డుసభ్యులు పాల్గొన్నారు.

### కూలీలందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలి

మునగాల : జాతీయ ఉపాధి హామీ పథకం కింద క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కూలీలందరికీ పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు కోరారు. శనివారం మండల కేంద్రంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని ఆయన సందర్శించి కూలీలతో మాట్లాడారు. వ్యవసాయంలో యాంత్రీకరణతో కూలీలకు పనులు దొరకక ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని, వలసల నివారణకు కూలీలందరికీ ఎక్కువ రోజులు ఉపాధి పనులు కల్పించాలని కోరారు. రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో టెంటు, మంచినీటి సౌకర్యంతో పాటు పారలు, గడ్డపారలు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సొంపంగు జానయ్య, ఆరె.రామకృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం మండల నాయకులు కిన్నెర వెంకన్న, వెంకటయ్య, మేట్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య





బడిబాట నిర్వహిస్తున్న బాలుర పాఠశాల ఉపాధ్యాయులు

కోదాడ : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోదాడ బాలుర పాఠశాల ఉపాధ్యాయులు కోరారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీనగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలను వారు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బాలుర పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, క్రీడా మైదానం, విద్యార్థులకు ఉదయం రాగిజావ, మధ్యాహ్నం భోజనంతో పాటు ఉచితంగా నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. పాఠశాలలో డిజిటల్ బోధనకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు మార్కండేయులు, బడుగుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన నేత కేసీఆర్



పాలకవీడు : గుడుగుంట్లపాలెంలో రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాలకవీడు : దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన నేత, మాజీ సీఎం కేసీఆర్ అని బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో నిర్వహించిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించబోయే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సభ వాల్ పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో పార్టీ మండల నాయకులు అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, పసుపులేటి సైదులు, కొప్పుల సైదిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వరంగల్ సభకు భారీగా తరలిరావాలి**

మఠంపల్లి : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి కోరారు. శనివారం మఠంపల్లిలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. హుజూర్‌నగర్‌లో ఈనెల 14న సభ సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేవంలో మాజీ సర్పంచ్‌లు మన్నెం శ్రీనివాసరెడ్డి, కోలాహలం లక్ష్మీనరసింహరాజు, కొండేటి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సైదమ్మ, నాగునాయక్, డీసీసీబీ డైరెక్టర్ కొమ్ము కరుణాసైదులు, బాలాజీనాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు రామచంద్రయ్య, కోటానాయక్, కిరణ్‌యాదవ్, హఫీజ్ ఖాన్, పుల్లారెడ్డి, అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

**సభను జయప్రదం చేయాలి**

కోదాడ : వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పలువురు బీఆర్ఎస్ నాయకులు కోరారు. శనివారం బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.

**బీఆర్ఎస్ పట్టణ కమిటీ సమావేశం..**

బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ కోదాడ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె.నయీం కోరారు. శనివారం కోదాడలోని ఓ పంక్షన్ హాల్‌లో జరిగిన పట్టణ బీఆర్ఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు 35 వార్డుల నుంచి కార్యకర్తలను అధిక సంఖ్యలో సభకు తరలించాలని కోరారు. ఈ నెల 24 నుంచి కోదాడ నుంచి వరంగల్ సభ ప్రాంగణం వరకు పాద యాత్ర ద్వార వెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు సత్యబాబు, సుందర్‌బాబు, అలవాల వెంకట్, శెట్టి సురేష్, ఇమ్రాన్‌ఖాన్, సంగిశెట్టి గోపాల్, బత్తుల ఉపేందర్, చలిగంటి వెంకట్, మేదర లలిత, కందుల చంద్రశేఖర్, భాగ్యమ్మ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.